
GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 4-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఇస్నాపూర్‌లో
# రాజకీయ భూకంపం..!

- ఒక్క ఓటుతో బీసీ ఆడబిడ్డ కల ఛిద్రమా..?
- దొరల రహస్య ప్రయాణండ ఒక్క కారులో ఏం చర్చ..?
- విప్‌కు విరోధండ కౌన్సిలర్‌కు కరాళ వేటు..!
- చైర్మన్ కుర్చీ కోసం చివరి నిమిషం స్కెచ్..?
- బీజేపీబీఆర్ఎస్ సైలెంట్ డీల్ బయటపడిందా..?
- ఎంపీ బహిరంగ ప్రకటనతో ముదిరాజ్ ఆగ్రహ సునామీ..!
- అనర్హతతో తారుమారైన సమీకరణాలు
- ఎక్స్ అఫిషియో ఓటే అసలు ట్విస్ట్..?
- బీసీ ఆత్మగౌరవం వర్సెస్ రాజకీయ శక్తి
- పార్టీ ఆదేశాలేనాడ లేక వ్యక్తిగత నిర్ణయాలా..?
- ఇస్నాపూర్ పంచాయతీ రాష్ట్ర రాజకీయాలకు సంకేతమా..?
- సోషల్ మీడియా వార్‌డ దొరలపై డిజిటల్ దాడి..!
- రాబోయే ఎన్నికల్లో ప్రతీకార ఓటు హెచ్చరిక..!
- పార్టీ విప్ ఉల్లంఘనపై ఇస్నాపూర్ కౌన్సిలర్ అనర్హత
- వార్డు నెం. 8 ఖాళీ అని ప్రకటన

అధీకృత అధికారి ఉత్తర్వులు జారీ



2లో

పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 03

ఇస్నాపూర్ పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 16, 2026న జరిగిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన కారణంగా వార్డు నెం. 8 కౌన్సిలర్ శ్రీమతి పాట్లోళ్ల మాధవి అనర్హురాలిగా ప్రకటించబడ్డారు. ఎన్నికలను అధీకృత అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో పార్టీ విప్‌ను ఉల్లంఘించారని కాంగ్రెస్ విప్ నిర్మల జగ్గారెడ్డి ఫిర్యాదు చేయగా, దానిని పరిశీలించిన అధీకృత ఎన్నికల అధికారి పట్లోళ్ల మాధవికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. వారి సమాధానం మరియు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం, తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం, 2019లోని సెక్షన్ 20(2) ప్రకారం మార్చి 2న ఆమెను మున్సిపల్ కౌన్సిల్ సభ్యత్వం నుండి తక్షణ ప్రభావంతో అనర్హురాలిగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర పార్టీ అభ్యర్థికి ఓటు వేయడం పార్టీ ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిన చర్యగా పరిగణించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వు తేదీ నుండి వార్డు నెం. 8 స్థానం ఖాళీగా పరిగణించబడుతుందని, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

# ఇస్నాపూర్‌లో రాజకీయ భూకంపం..!

**ఇస్నాపూర్ రాజకీయ సంక్షోభం**

విప్ ధిక్కారం నుంచి సామాజిక ఆగ్రహం వరకు ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సాధారణ రాజకీయ ప్రక్రియగా ప్రారంభమైనా, ఇప్పుడు అది సామాజిక, రాజకీయ, నైతిక అంశాల సమ్మిళిత సంక్షోభంగా మారింది. విప్ ఉల్లంఘన, క్రాస్ ఓటింగ్, బీసీ వర్గాల ఆవేదన, బీజేపీబీఆర్ఎస్ మధ్య అవగాహనల ఆరోపణలు వంటి ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

**6 సంఖ్యా సమీకరణాలు ఎలా మారాయి..?**

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 26 మంది కౌన్సిలర్లు ఉన్నారు.

కాంగ్రెస్ 10
బీఆర్ఎస్ 12
స్వతంత్రులు 4

స్వతంత్రులు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంతో సమీకరణం సమంగా మారింది. ఈ పరిస్థితుల్లో ప్రతి ఓటు కీలకమైంది. ఇక్కడే రాజకీయ గణితం మలుపు తిరిగింది. కాంగ్రెస్ నుంచి గెలిచిన వార్డు 8 కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు. దీంతో వైస్ చైర్మన్ పదవి ఆమెకు దక్కగా, చైర్మన్ పీఠం బీఆర్ఎస్ వైపు వెళ్లింది.

**6 విప్ ఉల్లంఘన చట్టపరమైన పరిణామాలు**

కాంగ్రెస్ పార్టీ అధికారికంగా విప్ జారీ చేసినప్పటికీ, దానిని పాటించలేదని జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఫిర్యాదు చేశారు.

ఎన్నికల అధికారి విచారణ జరిపి, తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం 2019 సెక్షన్ 20(2) ప్రకారం మాధవిని అనర్హురాలిగా ప్రకటించారు. ఇది స్థానిక రాజకీయాల్లో అరుదైన పరిణామం.

ఇప్పుడు ప్రధాన ప్రశ్న ఆమె ఓటు చెల్లుబాటు రద్దయితే చైర్మన్ ఎన్నిక ఫలితం పునఃసమీక్షకు వస్తుందా..?

**6 బీసీ ఆడబిడ్డ అంశం భావోద్వేగ రాజకీయాలు**

చైర్మన్ పదవికి పోటీ చేసిన బీసీ ముదిరాజ్ వర్గానికి చెందిన నీలం కవిత ఓటమి సామాజిక కోణంలో పెద్ద చర్చకు దారి తీసింది. మెదక్ ఎంపీ రఘునందన్ రావు కావాలనే ఓటు వేయలేదని ఒక టీవీ ఇంటర్వ్యూలో చెప్పినట్లు ప్రచారం కావడంతో ముదిరాజ్ సంఘాలు తీవ్రంగా స్పందించాయి. "బీసీ ఆడబిడ్డను అడ్డుకోవడానికి దొరలు ఒక్కటయ్యారా?" అనే ప్రశ్న సోషల్ మీడియాలో వైరల్ అయింది. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ వేదికగా ముదిరాజ్ నాయకులు ఆందోళనలకు పిలుపునిచ్చారు.

**6 బీజేపీబీఆర్ఎస్ మధ్య అంతర్గత అవగాహన..?**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు ఎంపీ రఘునందన్ రావు ఒకే అభ్యర్థికి మద్దతు ఇవ్వడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటి వరకు బహిరంగంగా పరస్పరం విమర్శించుకున్న రెండు పార్టీలు ఈ ఎన్నికలో ఒకే వైపు నిలవడం ఆశ్చర్యం కలిగించింది. దీనిపై బీజేపీ సొంత కేడర్‌లోనూ అసంతృప్తి వ్యక్తమవుతోందని సమాచారం.

**6 ముందున్న రాజకీయ సవాళ్లు**

1. మాధవి అనర్హతపై ఆమె కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.
2. చైర్మన్ ఎన్నికలపై చట్టపరమైన సవాళ్లు రావచ్చు.
3. బీజేపీ అధిష్టానం ఎంపీపై చర్యలు తీసుకుంటుందా అన్నది ఆసక్తికరం.
4. బీసీ వర్గాల ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే సూచనలు ఉన్నాయి.

**రాజకీయ సందేశం ఏమిటి..?**

ఇస్నాపూర్ ఘటన ఒక చిన్న మున్సిపాలిటీ ఎన్నికను దాటి, పార్టీ విధేయత సామాజిక సమీకరణాలు రాజకీయ నైతికత బీసీ రాజకీయ ప్రతినిధిత్వం వంటి పెద్ద ప్రశ్నలను ముందుకు తెచ్చింది. ఇప్పుడు ఈ రాజకీయ తుఫాన్ ఎటు దారితీస్తుందో చూడాలి. ఇస్నాపూర్ కథ ఇంకా ముగియలేదుడ ఇది రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# టప్పా ఖానా (పోస్ట్ ఆఫీస్)లలో విన్నూతా సేవలు

**భద్రాద్రి సీతారామచంద్ర కల్యాణ తలంబ్రాలు స్పీడు పోస్టుతో లభ్యం**

**తపాలా సబ్ డివిజన్ అధికారి సందీప్ వెల్లడి**

**ఖానాపూర్ (క్రైమ్ మిర్రర్): ):**టప్ప ఖానా (పోస్ట్ ఆఫీస) లో వినూత్న సేవలు అందిస్తున్నట్లు నిర్మల్ జిల్లా తపాలా శాఖ సబ్ డివిజనల్ అధికారి సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు కలియుగ ఆరాధ్య దైవం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ శ్రీ భద్రాద్రి సీతా రామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు ను తపాలా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లోని శ్రీసీతారామ భక్తులకు ఇంటి దగ్గరకే స్పీడ్ పోస్ట్ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ నెల 27న భద్రాద్రి లో నిర్వహించే శ్రీ రామ నవమి మహోత్సవం సందర్భంగా భద్రాద్రిలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవంలోని పవిత్ర తలంబ్రాలు ప్రసాదాన్ని రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయం ద్వారా భక్తుల ఇంటిలోకే నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవలను తపాలా శాఖ అందిస్తోంది ఆయన పేర్కొన్నారు. భక్తుల కోరిక మేరకు భద్రాద్రి శ్రీ సీతారామ కళ్యాణానికి వెళ్ళ లేకుండానే పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ సహకారంతో తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది అని ఆయన ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులకు అంత్రాలయ అర్చన,



భద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు లో ఒక ముత్యం, కుంకుమ, మిశ్రీ కాజు గింజలు కలిగి వున్న రూ. 450 లకు , ముత్యాల తలంబ్రాలు ఒక ముత్యం కలిగి ఉన్న రూ. 151 చెల్లించాలని అన్నారు. భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు శ్రీ సీతా రామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తులకు పంపిణీ చేయబడతాయి సబ్ డివిజనల్ పోస్ట్ ఆఫీసర్ సందీప్ తెలియజేశారు ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు



# ఆవు ఆకలి తీర్చిన శ్రీనివాస్

**బోథ్, (క్రైమ్ మిర్రర్):** బోథ్ మండల కేంద్రానికి చెందిన కత్తూరి శ్రీనివాస్ అనే వ్యక్తి ఓ ఆవు ఆకలితో అలమటిస్తూ తన కిరాణా షాపు వద్దకు రావడంతో ఆ ఆవు ఆకలి తీర్చి తన మానవత్వాన్ని చాటుకున్నా రు. అటుగా వెళు తున్న ప్రజా జ్యోతి ఆ దృశ్యాన్ని తన కెమెరాలో బంధించారు. ఈ సందర్భంగా శ్రీనివాసును ప్రజా జ్యోతి పలకరించగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తన కిరాణా షాపు వద్దకు గోమాత వస్తుందని తెలిపారు. అలాగే ఆవుకు పలు రకాల ఆహార గింజలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా తమ కుటుంబం గోమాతను లక్ష్మీదేవిగా భావించి ఎల్లప్పుడూ పూజిస్తామని తెలిపారు. అంతేకాకుండా తన భార్య శ్రీకృష్ణని భక్తురాలని ఆవులంటే తమకు ప్రాణమని వాటి పట్ల తమ భక్తిని ఏదో ఒక రూపంగా చాటుకుంటున్నట్లుగా తెలిపారు. ఆవు అమ్మ తర్వాత అమ్మ అని అటువంటి గోమాతను పూజించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లుగా చెప్పారు.

# హోలీ సంబరంలో పాల్గొన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ - ఆడే గజేందర్

**నేరడిగొండ (క్రైమ్ మిర్రర్): ):**నేడు నేరడిగొండ మండలంలోని తన స్వంత గ్రామం బొందిడిలో హోలీ పండుగ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ హోలీ పండగ అనేది రంగుల పండగ అని సాటివారితో ఆనందాన్ని పంచుకొని అందరు సుఖసంతోషాలతో ఉండాలని వసంతకాలంలో వచ్చే ఈ పండగ భారతదేశంలోనే కాకుండా నేపాల్,బంగ్లాదేశ్,ప్రహస భారతీయులు కూడా జరుపుకుంటారని హోలీ ఉత్సవ రోజున ప్రజలు రంగులు పోసుకొని ఒకరిపై ఒకరు ప్రేమ అనురాగాలతో ఉండాలని ఈ హోలీ పండుగ చెడుపై మంచి సాధించి విజయానికి చిన్నంగా హోలీ వేడుకలు జరుపుకుంటారని అన్నారు. ఇందులో అదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం పోతారెడ్డి, సద్దాం, బొందడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా కమిషన్‌లోని అసంబద్ధ సిఫారసులను తొలగించాలి



- నాగర్ కర్నూల్ జిల్లా టీచర్స్ జేఏసీ డిమాండ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విధాన పత్రంలో ఉన్న అసంబద్ధ సిఫారసులను తక్షణమే తొలగించాలని నాగర్ కర్నూలు జిల్లాలోని టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రతిపాదనల్లో కొన్ని అంశాలు ప్రభుత్వ విధానానికి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అనేక సూచనలు ఆచరణ సాధ్యం కానివిగా ఉన్నాయని తీవ్రంగా ఆక్షేపించారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కమిషన్ ప్రతిపాదించిన విధానాలపై విస్తృతంగా చర్చించారు.

**ప్రధాన అభ్యంతరాలు**

మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక్క మండలంలో 3 లేదా 4 పాఠశాలలే ఉండాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్యగా అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 45% నుంచి 75%కు పెంచే ప్రతిపాదన విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచి, డ్రాప్‌అవుట్‌లు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన కొన్ని సూచనలు జాతీయస్థాయి National Council for Teacher Education (ఎన్‌సిటిఈ) నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలను రద్దు చేయడం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు ఊతమిచ్చే చర్యగా అభివర్ణించారు. ఒకే క్యాంపస్‌లో 1500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాలలు నిర్వహించడం ఆచరణ సాధ్యం కాదన్నారు. ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి, ఆ తర్వాత పనితీరు ఆధారంగా కొనసాగింపు ఇవ్వాలనే ప్రతిపాదన అన్యాయమని విమర్శించారు. ఉపాధ్యాయుల వేతనాలు అధికమని తగ్గించాలని సూచించడం అసహేతుకమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేయాలనే ప్రతిపాదన తీవ్ర అన్యాయం అవుతుందని ముక్తకంఠంతో వ్యతిరేకించారు. విద్యా కమిషన్‌లోని పలు సిఫారసులు విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ, అసంబద్ధ సిఫారసులను తొలగించి తెలంగాణ ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలను పునర్విమర్శించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు డాక్టర్ శ్రీధర్ శర్మ, బి.ఇ. విజయ్ కుమార్, బి. రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, లక్ష్మణ్ నాయక్, సిహెచ్ వెంకట్, పచ్చిపాల సుబ్బయ్య, కూరాకుల ఆంజనేయులు, టి. రమేష్, కొంగరి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- మార్చి 19న ఉగాది, మార్చి 27న శ్రీరామనవమి
- ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు
- ప్రత్యేక అలంకరణలు, వైద్య శిబిరాలు
- భక్తులకు త్రాగునీటి సదుపాయం
- రూ.1,51,000 విరాళం ప్రకటించిన మాద్రి పృథ్వీరాజ్
- సామరస్యంతో పండుగల నిర్వహణకు నిర్ణయం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 3:** పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం పట్టణ ప్రముఖులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు రాజకీయ నాయకులతో పండుగల నిర్వహణపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. వేద పండితుల సూచనల మేరకు పట్టణ ప్రజలు మార్చి 19న ఉగాది, మార్చి 27న శ్రీరామనవమి పండుగలను సంప్రదాయబద్ధంగా, ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని నిర్ణయించారు. శ్రీరామనవమి సందర్భంగా ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణలు, దీపాలంకరణలు, భక్తులకు త్రాగునీటి సదుపాయం, వైద్య శిబిరాలు, పారిశుధ్య చర్యలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని, సామరస్యంతో పండుగలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా



పటాన్‌చెరు పట్టణంలోని లక్షా ముప్పై వేల ప్రజల తరపున బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ రూ. 1,51,000 లను స్వామివారి సేవ కోసం విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. శ్రీరామనవమి ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు ఇది తన వంతు సహకారమని తెలిపారు.



# మహాదేవపూర్ లో చిన్నారుల హోలీ సంబరాలు..

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నపిల్లలు బాటిళ్లలో రంగులు కలిపి ఒకరికొకరు చల్లుకున్నారు. మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు. పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హోలీ వేడుకలు జరుపుకున్నారు. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హోలీ వేడుకలు నిర్వహించారు. చిన్నపిల్లలు సైతం రంగులను పూసుకుని తమ సంతోషాన్ని, ఆనందాన్ని పొందారు. మండలంలో ఈ హోలీ వేడుకలు కుల మతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకున్నారు.

# ఖమ్మం నగరంలో నేడే హోలీ సంబరాలు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మంప్రతినిధి మార్చి 3:** గురువారం స్థానిక ఖమ్మం హెవిలియన్ గ్రౌండ్ నందు యాంకర్ సబిత ఆధ్వర్యంలో ఖమ్మం హోలీ మీటింగ్ పెద్ద ఎత్తున జరగబోతుందని ఈ హోలీ సంబరాలకు ఖమ్మం నగరంలో ప్రజలందరూ రావాలని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఖమ్మం రంగు స్టాప్ హోలీ మేళ  పోస్టర్ ఆవిష్కరణ చట్టం జరిగింది. ఈ సందర్భంగా యాంకర్ సబితా మాట్లాడుతూ ఈ హోలీ సంబరాలను యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అదేవిధంగా ఈ హోలీ సంబరాలకు జబర్దస్త్ నుండి ఆర్టిస్టులు కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ హోలీ మేళ్లకు టికెట్లు కావలసిన వాళ్లు స్థానిక పెవిలిన్ గ్రౌండ్ నందు 9848494996,9948959572 అనే నెంబర్కు గల వారి దగ్గర దొరుకుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఆసక్తి వారు ఎవరైనా ఉంటే నేరుగా పేవిలియన్ దగ్గరకు వచ్చిపాస్ లు తీసుకోగలరని ఈ సందర్భంగా వాళ్లు తెలియజేసినారు. ఈ హోలీ మేళకి ప్రొడక్షన్ పార్ట్నర్ బై టిఆర్ఆర్  ఆర్థో అండ్ యాక్సిడెంట్ కేర్ హస్పుటల్ ఖమ్మం, మెర్సీ ఆడియో, నాగోల్ డెకరేషన్ అండ్ ఈవెంట్స్, తంబి డెకరేషన్ అండ్ ఈవెంట్స్ ఖమ్మం, మరియు చందు ఫోటో వీడియోస్, ఈ కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు



# పాలకీడు మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు



**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** పాలకీడు మండల కేంద్రంలో హోలీ పండుగ పర్వదినం సందడి వాతావరణంలో జరిగింది. ముఖ్యంగా చిన్నారులు రంగురంగుల కలర్లు చల్లి కేరింతలు కొడుతూ హోలీ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కాలనీలు, వీధుల్లో ఉదయం నుంచే పిల్లల అల్లరి సందడి కనిపించింది. ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, నీటి తుపాకులతో ఆడిపాడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో సురక్షితంగా వేడుకలు నిర్వహించారు. ఎటువంటి అపశృతి లేకుండా హోలీ పండుగను చిన్నారులు సంతోషంగా జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయి, హోలీ అంటే రంగులు. కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ధాటించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోంది, హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోంది. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో, హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువత, చిన్నారులు తదితరులు పాలుగోన్నారు

# కూసుమంచి మండలంలో హోరెత్తిన 'హోలీ' సంబరాలు



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** కూసుమంచి మండలంలో హోలీ సంబరాలు హోరేత్తాయి.. అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కులమతాలనే తేడా లేకుండా అందరు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరి నోకరు రంగులు పూసుకుంటూ సందడి చేశారు. యువకులు రంగులతో పాటు గుడ్లు వేసుకుంటూ వీధుల్లో సందడి చేశారు. కేరింతలు కోడుతూ యువకలను పట్టుకునేందుకు పరుగులు తీస్తూ సందడి చేశారు. అలాగే చిన్నారులు తెల్లవారుజామును కాముదాహనం చేసి, ఆ బూడిదతో ఇంటింటికి తిరుగుతూ హోలీ పాటలు పాడుతూ సందడి చేశారు. పోలీసులు, నాయకులు, అధికారులు, కార్మికులు, కర్షకులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, యువకులు హోలీ వేడుకలు జరుపుకున్నారు.

# ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలి

- విశాల భారతి 35వ వార్షికోత్సవ వేడుకలు
- విశాల భారతీ వ్యవస్థాపకులు కందుల మల్లారెడ్డి
- కరెస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి
- ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు



**చౌటుప్పల్, మార్చి03, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు ఆత్మవిశ్వాసం అనుకున్న లక్ష్యాలను సాధించాలని విశాల భారతి పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విశాల భారతి పాఠశాలలో 35వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కె నరేష్ కుమార్, డి ఆర్ డి ఓ సైంటిస్ట్ టీ విక్రమ్, బాసర ట్రిబుల్ ఐటీ హెచ్ఓడి డాక్టర్ కే మహేష్ కుమార్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శశికాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కే నరేష్ కుమార్, డి ఆర్డిఓ సైంటిస్ట్ టీ విక్రమ్, బాసర ట్రిబుల్ ఐటీ హెచ్వోడి డాక్టర్ కె మహేష్ కుమార్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శశికాంత్ లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అందుకు పేదరికం అడ్డు రాదని, ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు వారి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు కందుల మల్లారెడ్డి, కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ... వార్షికోత్సవాలు వంటి వేదికను విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీసే అవకాశమని తెలిపారు. పాఠశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఎంతోమందిని ఉన్నత స్థానానికి చేర్చిన ఘనత విశాలభారతి పాఠశాలకి దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాల భారతి హై స్కూల్ వ్యవస్థాపకులు కందుల మల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# రంగేసి.. చిందేసి..

- వికారాబాద్ జిల్లాలో అంబరాన్నంటిన హోలీ సంబురాలు..
- రంగుల్లో మునిగితేలిన జనం..
- వేడుకల్లో పాల్గొన్న సర్పంచులు..నాయకులు

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య మంగళవారం ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు. పల్లె పట్టణల్లో ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగితేలారు. సోమవారం రాత్రి కాముని దహన కార్యక్రమంలో గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదే విధంగా నవాబ్ పేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ గాజుల గూడెం నర్సింహ్ రెడ్డి, పులు మామిడి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, సర్పంచ్ నర్సిములు, చిట్టిగిద్దలో సర్పంచ్ శ్రీధర్ రావు, అత్తాపూర్ లో సర్పంచ్ సంతోష్ కుమార్, తిమ్మారెడ్డి పల్లిలో సర్పంచ్ ప్రభాకర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, లింగంపల్లిలో శోభపరమేష్ చారి హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామస్తులతో కలిసి సంబరాలలో పాల్గొని యువతలో నూతన ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ, మీ అందరి జీవితాలను రంగులతో నింపాలన్నారు. ఈ హోలీ నాడు మీ కష్టాలన్నీ తొలగించాలని. మీ జీవితం ఆనందమయం కావాలి'అని ఆకాంక్షించారు. ఈ హోలీ వేడుకల్లో యువకులు, చిన్నారులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన కోట గోడ

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ గోదాం పక్కన కోటగోడ పై విపరీతంగా కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగా శిథిలావస్థకు చేరుకుంది. చుట్టుపక్కల ప్రజలు కాలనీకి పోయే దారిలో ఉండడంతో ఎప్పుడు కాలనీవాసుల పైన కూలుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు స్పందించి శిథిలావస్థలో ఉన్న కోట గోడను తొలగించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు .




# భూదాన్ నిర్వాసితులను ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం

**బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విషాదారన్ మహరాజ్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించినారు .వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహరాజ తెలియజేశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో



పొడకంటి రాంబాబు ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు కో కన్వీనర్లు జక్కుల రాజేష్ కటకం వెంకటలక్ష్మి వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి ఆంటోనీ సురేష్ కొర్లపాటి వీర రాఘవులు నాగేశ్వరావు నర్ల శేషయ్య ముదిరాజ్ రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

**ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం ను మంగళవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయిన మాట్లాడారు.. ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు. 2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా వి బీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి



500 ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్ సహాయ కార్యదర్శి లు భద్రాద్రి వెంకటేశ్వరరావు బాలేబోయిన వెంకన్న గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం చిలువేరు రేణుబాబు ముత్యాల వెంకటేశ్వరరావు నూక వేంకటేశ్వరరావు,మరికంటి రాములు పెద్దపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** నేలకొండపల్లి మండల కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు వేద పండితుల మధ్య కళ్యాణం నిర్వహించారు భక్తులు అధికంగా పాల్గొని స్వామి వారి కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మన్నే రవి ఆలయ కమిటీ నెంబర్లు ఆలయ పూజారి రాము గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఘనంగా మండె మెలిగే పండగ

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ జాతర మొదటిరోజు మండె మెలిగే పండగను ఆదివాసీ పూజారులు వడ్డెలు మంగళవారం తెల్లవారుజామున (తెల్లవారితే బుధవారం) ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నాగులమ్మ ఆలయానికి ముందు తోరణ స్తంభాలను నిలిపి,పసుపు కుంకుమలతో అలంకరించిన గడపను ప్రతిష్టించారు. అనంతరం వేప,మామిడి మండలతో కట్టిన దండను పూజారులు వడ్డెలు మరియు ఆదివాసీ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి తోరణాన్ని కట్టారు. అనంతరం గోదావరి జలాలతో శుద్ధి చేసిన నాగులమ్మకు చెందిన అడారాలను(కుండలు) పసుపు,కుంకుమతో అలంకరించి ధూపం వేసి నాగులమ్మ అమ్మవారికి చెందిన డాలు గుడ్డలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాటిని డోలు వాయిద్యాల నడుమ ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఆడించారు. సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి గర్భాలయం మధ్యాహ్నం 12:30గంటలకు మూసి తిరిగి రాత్రి 8:30గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జామున మండె మెలిగె కార్యక్రమాన్ని ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

# గ్రామసేవే నా జీవిత లక్ష్యం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలకతీతంగా వెలువర్తి గ్రామసేవే నా జీవిత లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని,పార్టీలో ఉండడం వలన గ్రామాభివృద్ధికి పూర్తి సమయంకేటాయించలేక పోతున్నానని,నేటి నుండి వెలువర్తి గ్రామ అభివృద్ధి నాజీవిత లక్ష్యంగా గ్రామంలోని ప్రజలందరి సహాయ సహకారాలు సలహాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని,గ్రామంలోని నాయకులు అందరు పార్టీలకతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలోని గ్రూపు రాజకీయాలతో గ్రామాభివృద్ధి సాధ్యపడదని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని,నేటి నుండి పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలియజేశారు.





## కాలపరిమితి ముగిసిన తితిదే దుకాణాల టెండర్లు తక్షణం రద్దు చెయ్యాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తిరుమలలో 40 ఏళ్లుగా టెండర్లు లేకుండా కొనసాగిస్తున్న దుకాణాలను రద్దు చేసి, తక్షణం ఈ- టెండర్లు పిలిచి అర్హులైన వారికి షాపులు కేటాయించాలని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. తిరుమలలో కొంత మంది లైసెన్సుదారులు దుకాణాలను 50 లక్షల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని, ఒకే వ్యక్తికి రెండు మూడు షాపులు కేటాయించడం ఏమిటని, టెండర్ల గడువు ముగిసిన తితిదే అధికారులు దుకాణాలను స్వాధీనం చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనిపై తితిదే పెద్దలు నోరు మెదపడం లేదన్నారు. తొలుత 84 దుకాణాలు ఉన్నాయని లెక్కలు చూపించిన అధికారులు ప్రస్తుతం కేవలం 57 మాత్రమే ఉన్నాయనడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్ని, తితిదే పాలక మండలి మరియు తితిదే అధికారులు దుకాణాలపై విచారణ జరిపి, తితిదే బోర్డు తీర్మానాలకు అనుగుణంగా దుకాణాల కేటాయింపులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, తితిదే ఆస్తులు భక్తుల సొత్తు అని వాటి రక్షణ ప్రతి భక్తుడి బాధ్యత, ధర్మమని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సభ్యులు అంజి, వెంకటేష్, స్వామి, గణేష్ డిమాండ్ చేశారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన విలేకర్లు

క్రైమ్ మిర్రర్,విశ్వంభర విలేకర్లు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మరియు రామన్నపేట మండలాలకు చెందిన విలేకర్లు మంగళవారం రోజున ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డిని స్వగ్రామమైన నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం పల్లెపహాడులోని వారి స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండలం క్రైమ్ మిర్రర్ విలేకరీ నోముల రవిందర్ రెడ్డి మరియు రామన్నపేట మండలం విశ్వంభర విలేకరీ దేవిరెడ్డి సత్తిరెడ్డి పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

- ఆలస్యంగా కాటారం సబ్ స్టేషన్ వద్ద మృతదేహం లభ్యం
- ప్రమాదమా..? ప్రతీకార చర్య..?

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన పొలం రాజేందర్ (21) కాటారం మండలం బయ్యారం గ్రామంలో సెంట్రనింగ్ పని చేసుకుంటూ జీవనం సాగించేది. గత ఆదివారం రాత్రి సుమారు పది గంటల సమయంలో తన మోటార్ సైకిల్‌పై సూరారం సొంత ఊరికి వెళ్తున్న ని అమ్మమ్మ వాళ్లకు చెప్పి బయలుదేరాడు. ఆ తర్వాత రాజేందర్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. తరువాత మంగళవారం ( మార్చ్ 03) తెల్లవారుజామున సుమారు 8 గంటల సమయంలో, కాటారంలోని జెన్‌కో కార్యాలయం ముందున్న వాటర్ సప్లై పంపులో రాజేందర్ మృతదేహం తేలి ఉన్నట్లు అతని మేనమామ జంబుల బాపు గుర్తించి కుటుంబ సభ్యులకు



సమాచారం అందించారు. రాజేందర్ ప్రయాణిస్తున్న బైక్ నియంత్రణ కోల్పోయి పంపులో పడిపోవడం వల్లనో, లేదా గుర్తుతెలియని వాహనం ఏదైనా ఢీకొట్టడం వల్ల పంపులో పడి మరణించాడా? లేదా అనేది సందిగ్ధంగా ఉంది. విషయం తెలుసుకున్న కాటారం ఎస్సై శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుగుమట్ల బుదాన్ బాధితులకు అండగా పువ్వాడ పౌండేషన్..

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో పువ్వాడ పౌండేషన్ మరియు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనం మరియు మంచినీళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈరోజు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు.వారు మాట్లాడుతూ పేదల ఇళ్ళు కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా రోడ్డున పడేసి తిరిగి మంత్రులు వారిని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. బాధితులకు గూడు దొరికే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్ మాజీ



సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మహిళా నాయకురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా మాధవి నాయకులు బోజెండ్ల రామ్మోహన్ ఆరెంపుల వీరభద్రం ఎర్రా అప్పారావు వీరేందర్ గౌడ్ వెంకట్ ఉస్మాన్ నారుమల్ల వెంకన్న తిరుమల్ సతీష్ ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లాయగూడెంలో హోలీ సంబరాలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లయిగూడెం గ్రామంలో మంగళవారం రోజున హోలీ పండుగ సంబరాలు ఉత్సహంగా జరుపుకున్నారు. ఈ హోలీ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ నరముల రామలింగయ్య యాదవ్,గ్రామానికి చెందిన యువకులు,మహిళలు, పెద్ద చిన్న పిల్లలు ఉత్సహంగా పాల్గొన్నారు.



# మార్కండేయనగర్‌లో కాముని దహనం

**గండిపేట(క్రైం మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ కాలనీలో కాముని దహన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులంతా పాల్గొని పూజలు చేసి కామదహనం చేశారు. సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్ మాట్లాడుతూ.. హోలీ పండుగ ప్రజల మధ్య సోదర భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరు విభేదాలను వీడి రంగుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్‌కుమార్, శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, గద్దె యాదగిరి, భూసం రమేష్, ముశం నరేష్, అవారి పరమేష్, భాసకృష్ణా, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్‌కుమార్, భూసం భానుచందర్, మల్లేష్, కాలనీ వాసులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఫతేనగర్ శివాలయంలో అట్టుకల్ పొంగాలా మహోత్సవం వేడుకలు

**పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు కంచి మహేందర్**



**బాలానగర్, మార్చి 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల శివాలయంలో అట్టుకల్ పొంగాలా మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. కేరళకు చెందిన ఈ పవిత్ర ఉత్సవం అట్టుకల్ పొంగాలాగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మహిళల అత్యధిక సమూహంగా నిర్వహించబడే ఈ వేడుకకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో స్థానం లభించడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక మహిళా భక్తులు సంప్రదాయరీతిలో పొంగాల వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి ఉత్సవంలో పాల్గొని సాంప్రదాయ సంస్కృతిని కాపాడుకోవాలని సూచించారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రన్, కార్యదర్శి జైన్, రేజీ తదితర కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# కబ్జాల నుంచి విముక్తి పొందిన కూకట్ పల్లి

**నల్లచెరువులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్**

**కూకట్ పల్లి కి కొత్త అందం... సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో నల్లచెరువు ప్రారంభం**



**కూకట్ పల్లి, మార్చి 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు అభివృద్ధి కార్యక్రమాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నల్లచెరువును కబ్జాల నుంచి విముక్తి చేసి, అందమైన పార్కుగా తీర్చిదిద్దడం మా కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదుడ ప్రజల హృదయాల్లో మార్పు తీసుకురావడం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని హైడ్రా అధికారులను ఆదేశించిన ఆయన, పార్కులో నడుస్తున్న పాదచారులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. "ఇప్పుడు ఈ ప్రదేశం ఎంతో అందంగా మారిందిడ మా పిల్లలు, మనవళ్లు సంతోషంగా గడుపుతున్నారు" అంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు ఈ అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని వారు స్పష్టం చేశారు. బండి రమేష్ మాట్లాడుతూ, హైడ్రా ద్వారా నల్ల చెరువు మాత్రమే కాకుండా రంగదాముని చెరువు, సున్నం చెరువు, బోయిన్ చెరువులను కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. ఎఫ్టీఎల్ బాధితులు తమ సమస్యలను వివరించగా, సరైన పత్రాలు సమర్పించిన టిడిఆర్ జారీ చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. "ప్రజల పక్షాన నిలబడటం కాంగ్రెస్ పార్టీ ధర్మండ ప్రజల న్యాయం సాధించే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగర ప్రాంతం కూకట్ పల్లి లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైడ్రా సహకారంతో నల్ల చెరువును కబ్జాల నుంచి కాపాడి, మధ్యలో నీటి సోయగంతో పాటు, ఎఫ్టిఎల్ పరిధిలోని కొంతమంది రైతుల తోడ్పడుతో చుట్టూ పచ్చని, ప్రశాంతమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ అన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సెక్రటరీ గాలి బాలాజీ, లక్ష్మయ్య, జివిఆర్, శేరి సతీష్ రెడ్డి, దేశాల్, సంజీవరావు, గూడుపు నాగరాజు, సాధు ప్రతాపరెడ్డి, రంగమోహన్, కొండల్ రెడ్డి, రాజేందర్, పిడికిడి గోపాల్ చౌదరి, గోవింద్ గౌడ్, బాబు, కృష్ణ రాజ్ పుత్, మేకల సుదర్శన్, రవీందర్, రవి, వెంకటేష్, శ్రవణ్, వరుణ్, కాంగ్రెస్ పార్టీ లోకల్ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ వెంకటసాయి హోమ్స్ లో హోలీ సంబరాలు



**కూకట్ పల్లి, మార్చి 03 (క్రైమ్ మిర్రర్) :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వెంకట సాయి హోమ్స్ లో మంగళవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే కాలనీలో పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి సంతోషంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. దీంతో వెంకట సాయి హోమ్స్ కాలనీలో ఆహ్లాదకరమైన పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు కాలనీ పెద్దలు మాట్లాడుతూ తమ కాలనీలో ప్రతి సంవత్సరం హోలీ వేడుకలను ఎంత సంతోషంగా జరుపుకుంటామని, ఈ హోలీ పండుగ అన్ని వర్గాల ప్రజల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. హోలీ వేడుకల్లో కాలనీవాసులు చైతన్య, రమ్య, శిరీష, సమత, అనూష, గౌతమి, రాగ దీప, మల్లిక, అర్చన, స్వాతి, నందిత, వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మురళి, రాజు, చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# దండు మల్కాపురంలో ఘనంగా హోలీ సంబరాలు

**చౌటుప్పల్,మార్చి 03, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో దేపా శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.పండుగ సందర్భంగా గ్రామంలోని పెద్దలు, యువకులు, పిల్లలు అందరూ కలిసి హోలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సోదరా భావాన్ని చాటారు. హోలీ సంబరాల్లో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ పాల్గొంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషం ఆనందంతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండే లాగ చూడాలని కోరారు. హోలీ పండుగ సంబరాలలో గ్రామ పెద్దలు,యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ పండుగ సంబరాలు లో

# పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 7,28,29,30 వ వార్డులలో జిల్లా మరియు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఘనం గా హోలీ పండుగను జరుపుకున్నారు. వసంత ఋతువుకు ఆహ్వానం పలుకుతూ చెడుపై విజయం సాధించిన తరుణం రంగు రంగుల సంబురాల వేడుక... ప్రేమ, ఐక్యత, స్నేహానికి ప్రతీక. హానికరమైన రసాయనాలకు దూరంగా ఉండి, సహజ సిద్ధమైన రంగులను వాడి మనసులను సప్తవర్ణ శోభితం చేసుకోవాలని కోరుకుంటూ... జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు 7 వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, 29 వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరీష రంజిత్ రెడ్డి,షాబాదు సైది రెడ్డి,కళ్లెం శేషిరెడ్డి,ఉపేంద్ర రెడ్డి, రాకేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,నరేష్,రమేష్, కిరణ్,సతీష్ రెడ్డి,వెంపటి కోటయ్య, మురళి,శివలింగం,భద్రా చారీ తదితరులు ఉన్నారు





# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా హోలీ పండుగ

**కూకట్ పల్లి, మార్చి 03 (క్రైమ్ మిర్రర్) :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినది. ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యంధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుంది. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. "యువశక్తి దేశశక్తి" అనే నినాదంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని సూచించారు.

స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన చెప్పినట్లుగా "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత" (లేచి నిలబడి, లక్ష్యం సాధించే వరకు



ఆగవద్దు) యువత ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, సద్గుణాలు కలిగిన యువతే బలమైన భారతాన్ని నిర్మించగలదని వారు తెలిపారు. హోలీని పర్యావరణానికి అనుకూలంగా, సురక్షితంగా జరుపుకోవాలని, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని, నీటి వృథాను నివారించాలని ఏబీవీపీ యూనిట్ విద్యార్థులకు సూచించింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ఏఎల్ హైదరాబాద్‌లో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

**భద్రతా అవగాహన ర్యాలీ ప్రారంభం**

**బాలానగర్, మార్చి 03 (క్రైమ్ మిర్రర్) :** సాధారణంగా ప్రతియేటా పరిశరమల్లో మార్చి 4న మొదలై మార్చి 10 వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జరుపుకుంటారు. పారిశ్రామిక రంగంలో భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యంగా, హైదరాబాద్‌లోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఏవియానిక్స్ డివిజన్‌లో 'జాతీయ భద్రతా వారోత్సవాలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఫ్యాక్టరీల విభాగం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఉద్యోగులు, కార్మికులలో అవగాహన కల్పించేందుకు భారీ భద్రతా ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏవియానిక్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేవళ్ల రామమోహన రావు, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం" అని నొక్కి చెప్పారు. 2026 జాతీయ భద్రతా వారోత్సవాల ఇతివృత్తం 'భద్రతను పెంపొందించడానికి ప్రజలను నిమగ్నం చేయండి, అవగాహన కల్పించండి, శక్తివంతం చేయండి' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ



పని చేయాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఉన్నతాధికారులు ప్రాజెక్ట్ చీఫ్ ఏవి మురళీ కృష్ణ, కమిటీ ఆఫ్ మానేజ్మెంట్ సభ్యులు, భద్రతా కమిటీ ప్రతినిధులు, సాంకేతిక సేవల విభాగం అధికారులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం ప్రారంభోత్సవంతోనే కాకుండా, భద్రతపై అవగాహనను మరింత విస్తృతం చేసేందుకు మార్చి 10 వరకు హెచ్ఏఎల్ యాజమాన్యం వివిధ రకాల కార్యక్రమాలను రూపొందించింది. ఇందులో భాగంగా ఉద్యోగులకు భద్రతపై శిక్షణ తరగతులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

# ముఖ్యమంత్రికి హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి,హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుతో చర్చించారు.బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును,ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# హోలీ పండుగను పురస్కరించుకొని రంగులు పంపిణీ చేసిన కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్, మార్చి 03 (క్రైమ్ మిర్రర్):** హోలీ పండుగ పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ మంగళవారం మగ్దుంనగర్ లోని కార్యాలయం వద్ద స్థానిక పిల్లలకు ఉచితంగా రంగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై హింద్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా హోలీ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. విషపూరితమైన రసాయనాలను వాడకుండా సాధారణ రంగులను మాత్రమే చల్లుకొని ఆరోగ్యకరంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి శేషారెడ్డి, రాయి విగ్నేష్ఓ సాయిలు యాదవ్, సునీల్ రెడ్డి, మైలారం రాజు, కొలుకుల కార్తీక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది

**భయాందోళనకు గురికోవద్దని ప్రజలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, మార్చి 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ సబిహా గోసుద్దీన్ తో కలిసి పర్వత నగర్ ప్రజల పిలుపు మేరకు పర్వత నగర్ లో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వత్ నగర్ 1007 సర్వే నంబర్ లో ఎంతో కాలం కిందట ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరు భయపడొద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు. పేద ప్రజల ఇళ్లను లాక్కోవడం, పేదల ఇళ్లను ఏదో ఒక కారణం చెప్పి కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. పర్వత్ నగర్ లో స్థలాలను గుంజుకునేందుకు కొందరు చేస్తున్న కుట్రలకు ఎవరు భయాందోళనకు గురికావద్దని సూచించారు. పర్వత్ నగర్ వాసుల సమాచారంతో మంగళవారం ఉదయం స్థానిక మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి ఆందోళనను వ్యక్త పరిచారు. ఇంటి నెంబర్లు, ప్రాపర్టీ ట్యాక్స్ లు, విద్యుత్, మంచినీటి కనెక్షన్లు, ప్రభుత్వ అనుమతి పత్రాలు వంటివి అన్ని ఉన్నా కూడా కోర్టు ఆర్డర్ పేరుతో భయాందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఏమ్మెల్యే భరోసా ఇచ్చారు.

